**కువైట్ యువరాజుతో సమావేశమైన ప్రధానమంత్రి**

22 డిసెంబర్, 2024

నేడు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ కువైట్ యువరాజు శ్రీ షేక్ సబాహ్ అల్-ఖలీద్ అల్-హమద్ అల్-ముబారక్ అల్-సబాహ్‌తో సమావేశమయ్యారు. సెప్టెంబర్ 2024న జరిగిన UNGA సర్వసభ్య సమావేశం సందర్భంగా, యువరాజుతో తన భేటీని ప్రధానమంత్రి ఆప్యాయంగా గుర్తు చేసుకున్నారు.

2. కువైట్‌తో ద్వైపాక్షిక సంబంధాలకు భారతదేశం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని ప్రధానమంత్రి తెలిపారు. ద్వైపాక్షిక సంబంధాలు మరింత వృద్ధి చెందుతున్నాయని, వాటిని వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచడాన్ని ఇరువురు నాయకులు స్వాగతించారు. ఐక్యరాజ్యసమితిలో, అలాగే ఇతర బహుపాక్షిక వేదికలపైనా ఇరుపక్షాల మధ్య సన్నిహిత సంబంధానికి వారు ప్రాధాన్యం ఇచ్చారు. కువైట్ అధ్యక్షతన రానున్న కాలంలో భారతదేశం-GCC సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు.

3. పరస్పరం అనుకూలమైన తేదీలో భారతదేశాన్ని సందర్శించవలసిందిగా ప్రధాని మోదీ కువైట్ యువరాజును ఆహ్వానించారు.

4. కువైట్ యువరాజు ప్రధానమంత్రి గౌరవార్థం విందును ఏర్పాటు చేశారు.

**కువైట్**

**22 డిసెంబర్, 2024**